## అంగన్‌వాడీలకు సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న జిల్లా శిక్షణ అధికారి డాక్టర్ మనోహర్

ఎదులాపురం, జూన్ 19 : ఎవరైనా గుండెపోటుతో కుప్పకూలినప్పుడు తక్షణమే సమీపంలోని వారు స్పందించి సీపీఆర్ చేసి వారి కొత్త జీవితాన్ని ఇవ్వొచ్చని జిల్లా ట్రైనింగ్ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జైనథ్, బేల, భీంపూర్ అంగన్‌వాడీ కార్యకర్తలకు సీపీఆర్‌పై శిక్షణ, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధిపై అవగాహన సదస్సు

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19 : ప్రతి నిత్యం పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యే మున్సిపల్ కార్మికులు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జియో మెడ్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం షుగర్ వ్యాధిపై కార్మికులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కార్మికులకు షుగర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వైద్యులు రావడం హర్షణీయమన్నారు. పురపాలక సంఘం తరపున సైతం కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం షుగర్ వ్యాధి గురించి వైద్యులు గంగ కిరణ్ వివరించారు. మున్సిపల్ కమిషనర్ శైలజ, డాక్టర్లు గంగ కిరణ్, సందీప్ ఉదయ్‌కుమార్, ఎస్‌ఐ నరేందర్, జంగిలి ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన సీఐలు



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టూటౌన్ సీఐ అశోక్

ఎదులాపురం, జూన్ 19 : ఆదిలాబాద్ రూరల్ సీఐగా ఐ సైదారావ్, టూ టౌన్ సీఐగా ఎం అశోక్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డిని సీఐలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాంతి భద్రతల విషయం, రానున్న ఎన్నికల సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## గ్రామాల్లో సదుపాయాల కల్పనకు కృషి



కొత్త పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ

నార్నూర్, జూన్ 19 : గ్రామాల్లో సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఎంపీపీ కనక మోతుబాయి అన్నారు. సోమవారం మండలంలోని ఎంపల్లి గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతకుముందు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ గోవింద్‌నాయక్, ఉపసర్పంచ్ పైకు, అమృత్‌రావ్ పటేల్, మాణిక్‌రావ్, దాదిరావ్, భీంరావ్, జ్ఞానోబా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



జైనథ్ : కోరటలో మొక్కలకు నీరు పోస్తున్న ఎంపీపీ గోవర్ధన్



ఆదిలాబాద్ రూరల్: మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

# మొక్కలతోనే మానవాళి మనుగడ

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్
- ఘనంగా హరితోత్సవం

ఎదులాపురం, జూన్ 19 : మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌తో కలిసి మొక్క నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ వంజరి, డాక్టర్లు కరుణాకర్, సరోజ, విద్యవిల్సన్, రత్నకుమారి, తిప్పస్వామి, జాదవ్ సందీప్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాపురం : మొక్క నాటి నీరు పోస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

### పర్యావరణ పరిరక్షణకు సహకరించడం అందరి బాధ్యత

ఆదిలాబాద్ రూరల్, జూన్ 19: పర్యావరణ పరిరక్షణకు సహకరించడం అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో మున్సిపల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణలో భాగంగా మున్సిపల్‌కు గ్రీన్‌సిటీ అవార్డు వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, కౌన్సిలర్లు పవన్‌నాయక్, అజయ్, అశోక్ స్వామి పాల్గొన్నారు.

### బేలలో..

బేల, జూన్ 19: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎంపీపీ వనితాఠాక్రే అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నాయకులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అలాగే బేల, చప్రాల, సోన్‌ఖాస్, సాంగిడి, సిర్సన్న, డోప్టాల గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంభీర్‌ఠాక్రే, వట్టిపెల్లి ఇంద్రశేఖర్, సతీశ్‌పవార్, తన్వీర్‌ఖాన్, దేవన్న, ఎంపీడీవో మహేందర్‌కుమార్, ఎంపీవో సమీర్ హైమద్, కేజీబీవీ ప్రత్యేకాధికారి నవీన, అటవీ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### జైనథ్‌లో..

జైనథ్, జూన్ 19 : హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా కోరట గ్రామంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీపీవో శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీడీవో గజానన్‌రావ్, ఏపీఎం వెంకట్‌రావు, సర్పంచ్ ప్రేమలా మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నార్నూర్, జూన్ 19 : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి అనిత అన్నారు. హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా నార్నూర్, గాదిగూడ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, జూనియర్ కళాశాల, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపెద్దలు, సభ్యులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు రాథోడ్ సావీందర్, రాథోడ్ మధుకర్, రాథోడ్ యశ్వంత్‌రావ్, సలాం ఆనంద్‌రావ్, కుమ్రసావిత్రాబాయి, రాథోడ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బేల : మొక్క నాటుతున్న ఎంపీపీ వనితాఠాక్రే, నాయకులు, అధికారులు



నార్నూర్ : మాన్కాపూర్‌లో మొక్క నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

# భీం ఆర్మీ కార్యవర్గాన్ని పటిష్టం చేయాలి



దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్‌ను సన్మానిస్తున్న భీం ఆర్మీ సంవిదాన్ రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రశాంత్ నిమస్కర్

ఎదులాపురం, జూన్ 19 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భీం ఆర్మీ కార్యవర్గాన్ని పటిష్టం చేయాలని భీం ఆర్మీ సంవిదాన్ రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రశాంత్ నిమస్కర్ పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఆదిలాబాద్‌లో దుర్గం ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ దుర్గం శేఖర్ నేతృత్వంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భీం ఆర్మీ సంవిదాన్ రక్షక్ దళ్ రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ అంశాలపై చర్చించారు. అలాగే జిల్లాలో భీం ఆర్మీ కార్యవర్గం నియామకానికి సంబంధించిన అంశాలతో పాటు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ప్రశాంత్ నిమస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తున్నామన్నారు. అనంతరం దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో భీం ఆర్మీని జిల్లాలో పటిష్టపరిచేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న భీం ఆర్మీకి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం దుర్గం ట్రస్ట్ చేపడుతున్న సేవలను గుర్తించి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భీం ఆర్మీ సంవిదాన్ రక్షక్ జాతీయ ఉపాధ్యక్షుడు భూషణ్ దేవగడే, రాష్ట్ర కార్యదర్శి దళిత్ దయ్ కాంబ్లే, విక్కిరౌత్, విభాంషు పాటిల్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబా సాహెబ్ కాంబ్లే, రమాబాయి మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు శోభతాయి తుల్జాపురే, తదితరులు పాల్గొన్నారు.